మన తెలంగాణ
అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

# సైబర్ నేరాలపై అవగాహన అవసరం



మన తెలంగాణ/ కొల్లాపూర్ రూరల్ : సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ మేనేజర్ సుప్రత్ పాండే అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల హక్కుల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆన్లైన్ మోసాలకు బాల్య వివాహాలకు గురికాకుండా ఉండాలని ఎక్కువగా చైల్డ్ హెల్ప్‌లైన్‌లు ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ సంధ్యారాణి, ప్రిన్సిపల్ ఇటిక్యాల రామరాజు యాదవ్, శ్రామిక వికాస కేంద్రం డైరెక్టర్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ బాలలు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని లక్ష్యసాధన కోసం కృషి చేయాలి తప్ప మోసపూరిత ఆన్లైన్ మోసాలకు గురికావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల లైంగిక పునరుత్పత్తి, ఆరోగ్య హక్కు పై బాలబాలికలకు అవగాహన సదస్సు....

కొల్లాపూర్, ఏప్రిల్ 15.

బాలల లైంగిక పునరుత్పత్తి మరియు ఆరోగ్య హక్కు, సైబర్ నేరాల పై  కిశోర బాలబాలికలకు డిగ్రీ విద్యార్థినీలకు శ్రామిక వికాస కేంద్ర సంస్థ ఆధ్వర్యం లో అవగాహన సదస్సు ను నిర్వహించారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం శ్రామిక వికాస కేంద్ర సంస్థ ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ సదస్సులో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ మేనేజర్ సుప్రత పాండే మాట్లాడుతూ బాలల లైంగిక పునరుత్పత్తి మరియు ఆరోగ్య హక్కు పై, సైబర్ నేరాలపై బాలబాలికలు విద్యార్థులు అప్రమత్తం గా ఉండాలని ఆమె విద్యార్థినిలకు విజ్ఞప్తి చేశారు.

పీర్ ఎడ్యుకేటర్స్ గ్రామాల లోని తమ సమ వయసు గల వారికి పై విషయాల పై అవగాహన కల్పించి వారిని ఆన్లైన్ మోసాలకు బాల్యవివాహాలకు గురికాకుండా ఉండేటట్లు చూడాలన్నారు.

బాల బాలికలు అత్యాచారాలకు, సైబర్ నేరాల భారిన పడితే వాళ్లు చైల్డ్ హెల్ప్ లైన్ ను ఉపయోగించుకోవాలని లైంగిక వేధింపులకు లైంగిక దోపిడీలకు గురికాకుండా తమను తాము సంరక్షించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ బాలల హక్కులపై ప్రతి ఒక్క బాల బాలికలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఆమె విద్యార్థినీలకు తెలియజేశారు.

వైద్యాధికారి డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్యూబర్టీ వయసు అమ్మాయిలకు 12 నుండి 15, అబ్బాయిలకు 12 నుంచి 19 సంవత్సరాల వరకు వారి వారి శరీరం లలో సహజం గా ఆరోగ్య పరం గా అవయవ మార్పులు జరుగుతాయని అది మానవ శరీర సహజ సిద్ధ చర్యలని వాటిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలు మరియు సంక్రమించే వ్యాధుల గురించి ఆమె విద్యార్థినీలకు పూర్తి అవగాహనను కల్పించారు.






ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కొల్లాపూర్ ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్, శ్రామిక వికాస కేంద్ర డైరెక్టర్ వై. లక్ష్మణరావు, డిసిపిఓ శ్రీశైలం లు  మాట్లాడుతూ బాల బాలికలు విద్యార్థినీలు ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్య సాధన  కొరకు తమ జీవితం లో కృషి చేయాలే తప్ప, తమ విద్యార్థి దశకము లో బాల బాలికలు విద్యార్థినీలు ఇతరత్రా ఎలాంటి వ్యాపకాలను పెట్టుకోవద్దని, మోసపూరిత ఆన్లైన్ మోసా లకు గురి కావద్దని చక్కగా శ్రద్ధ గా చదువుకుంటూ జీవితం లో స్థిరపడి మంచి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వారు బాలబాలికలకు విద్యార్థినీలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సదస్సు కార్యక్రమం లో కొల్లాపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది విద్యార్థినీలు, సిడబ్ల్యుసి మెంబర్లు విష్ణు, వనజ కుమారి, సి హెచ్ ఓ, సంపూర్ణ, ఎస్వికే సిబ్బంది తిరుపాలు, మహేష్, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

యస్.పి.మల్లికార్జున సాగర్, సీనియర్ జర్నలిస్టు, కొల్లాపూర్
99850 85352.

జనం న్యూస్

epaper.janamnews.co
16 Apr 2024 - 01-images-6 (9)

# లైంగిక పునరుత్పత్తి ఆరోగ్య హక్కు బాలల హక్కులపై అవగాహన సదస్సు

జనం న్యూస్ ఏప్రిల్ 16 (కొల్లాపూర్ నియోజకవర్గం ప్రతినిధి):-కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాలల లైంగిక పునర్ఉత్పత్తి ఆరోగ్య హక్కు పై కిషోర్ బాల బాలికల పై అలాగే సైబర్ నేరాల పై అవగాహన సదస్సు అధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రెన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ మేనేజర్ సుప్రత్ పాండే పాల్గొని బాల బాలికలకు మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు... లైంగిక పునరుత్పత్తి పై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్యూబర్టీ వయసు అమ్మాయిలకు 12 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వరకు అబ్బాయిలకు 12 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు శరీరంలో సహజ మార్పులు జరుగుతాయని వీటిపై ఆందోళన చెందవద్దని బాల్య వివాహాల వలన అనర్థాలు మరియు సంక్రమించే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. తదనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ డైరెక్టర్లు వై లక్ష్మణరావు డి సి పి ఓ శ్రీశైలం లు మాట్లాడుతూ బాల బాలికలు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష సాధన కోసం కృషి చేయాల తప్పా ఎలాంటి వ్యసనాలు అలవాటు చేసుకోవద్దని మోసపూరిత ఆన్లైన్ మోసాలకు అలవాటు పడవద్దు అని మీ మంచి బంగారు భవిష్యత్తు కుబంగారు బాటలు వేసుకొవాలని వారు విద్యార్థులకు సూచించారు... ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది సిడబ్ల్యుసి మెంబర్లు విష్ణు వనజ కుమారి సి హెచ్ ఓ సంపూర్ణ ఎస్ వి కే సిబ్బంది తిరుపాలు మహేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




